జింకల నారాయణప్ప చిత్రపటానికి నివాళులర్పించిన రాష్ట్ర మంత్రి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఒకటవ వార్డు కౌన్సిలర్ జేఎన్సి నర్సింహులు తండ్రి జింకల నారాయణప్ప గత కొద్దిరోజులు ముందట మృతి చెందడంతో శుక్రవారం రోజు న కౌన్సిలర్ నరసింహులు నివాసానికి రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వచ్చి నారా యణప్ప చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జింకల నారాయణప్ప మృతి చెందడం చాలా బాధాకరం ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవ ప్రాప్తి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను అన్నారు.ఆయన కుటుంబానికి ఎల్లవేళలా నేను అండగా ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్ర మంలో ముడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ జానపదాల కలల చైర్మన్ కొండవీటి నాగభూషణం జిల్లా వక్ బోర్డు చైర్మన్ ఎండి అమ్ము మాజీ మున్సిపల్ చైర్మన్ వక్ఫుద్దిన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేదనారాయణస్వామివారి ఆలయంలో వైభవంగా సూర్యపూజోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - నాగలాపురం: శ్రీ వేదవల్లి సమేత వేదనారాయణ స్వామివారి ఆలయంలో శుక్రవారం వార్షిక సూర్యపూజోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీమహావిష్ణువు మత్స్యావతార రూపంలో సంవత్సరాల కొద్దీ యుద్ధం చేసి వచ్చినందున, స్వామి దివ్య శరీరానికి వెచ్చదనం కలిగించేందుకు సూర్య భగవానుడు తన కిరణాలను స్వామివారి మీద ప్రసరింపచేయడమే సూర్యపూజోత్సవం. ఈ ఉత్సవంలో ప్రధాన రాజగోపురం నుండి 630 అడుగుల దూరంలో గల మూలవిరాట్టుపై సూర్యకిరణాలు నేరుగా ప్రసరిస్తాయి. మొదటి రోజు స్వామివారి పాదాలపై, రెండో రోజు నాభిపైన, మూడో రోజు స్వామి శిరస్సుపై సూర్యకిరణాలు ప్రసరించి స్వామి దివ్యరూపాన్ని మరింత తేజోవంతం చేస్తాయి.ఇందులో భాగంగా, శ్రీ వేద నారాయణ స్వామి వారికి శుక్రవారం మత్స్య జయంతి ఉత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం 5 నుండి 5-30 గంటల వరకు సుప్రభాతం, 5:30 నుండి 6:30 గంటల వరకు తోమాల, అర్చన, ఉదయం 7 నుండి 8 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేదనారాయణ స్వామి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు శాంతి హెూమం, నివేదన, పూర్ణాహుతి జరిపారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉత్సవ మూర్తులకు తిరుమంజనం నిర్వహించారు. రాత్రి 7:30 గంటల నుండి స్వామివారు తిరువీధి ఉత్సవంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. మార్చి 28వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు.ఇదిలా ఉండగా శుక్రవారం సాయంత్రం తెప్పోత్సవం జరుగనుంది. మార్చి 28వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ప్రతిరోజు సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. మొదటి రోజైన శుక్రవారం సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత వేదనారాయణస్వామివారు దర్శనమిస్తారు.మార్చి 25న గోదాదేవి సమేత వేదనారాయణ స్వామివారు, మార్చి 26న శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు, మార్చి 27న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేదనారాయణస్వామివారు, మార్చి 28న శ్రీదేవి భూదేవి సమేత వేదనారాయణస్వామివారు తెప్పలపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ ఏకాంబరం పాల్గొన్నారు.

ప్రపంచ క్షయ దినోత్సవం

విశాలాంధ్ర - పలమనేరు : మదనపల్లి రోడ్డు లయన్స్ క్లబ్ నందు మారుమూల ప్రాంతాలలోని ఎస్సీ ఎస్టీ సంబంధించిన యునైసెఫ్ ఫ్రాక్సిస్ ఢిల్లీ చెన్నై వీరి సహకారంతో స్టేట్ కోఆర్డినేటర్ రామలింగేశ్వరరావు, ఫ్రాక్సిస్ మోహన్ చిత్తూరు జిల్లా పలమనేరు గంగవరం పంజాణి 3 మండలాలకు సంబంధించిన 8 గ్రామాలను ఎంచుకొని కరోనకు సంబంధించి మొదటి విడత కరోనసూదులు వేసుకోవడానికి భయపడుతున్న ప్రజలను గుర్తించి వారికి అవగాహన కలిగేలా 8 గ్రామాలకు సంబంధించి 8మంది వాలంటరీలతో సర్వే నిర్వహించి వారికి వ్యాక్సిన్ వేయిం చడం జరిగింది. అలాగేయూనిసెఫ్ వారి తరఫున మేము ఎంచుకున్న 8 గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పని 12 ప్రభుత్వ పథకాలు 17 సంవత్సరాల వరకు వ్యాక్సిన్ వేయిం చడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మల్లికార్జున రెడ్డి,ఏ ఎస్ డబ్ల్యూ ఓ షకీలా, జడ్పీటిసి మల్లికా రంగనాథం, సముద్ర పల్లి సర్పంచ్ తిరుమలేష్, డిప్యూటీ తాసిల్దారు సూర్య ప్రకాష్, సిడిపిఓ ఇందిరా ప్రియదర్శిని, వీరుఅ ందరూ మాట్లాడుతూ... ఆరోగ్యపరమైన జాగ్రత్తలు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సహా యం చేస్తామన్నారు. రాబోయే కాలంలో కూడా చాలా జాగ్రత్తగా మన ఆరోగ్యాన్ని కాపాడుకో వాలని తెలిపారు. వాలంటీర్లు శుభ్రత గురించి గర్భవతులు పాలిచ్చే తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నాటకం వేసి చూపించారు. ఈ కార్యక్రమంలో 110 మంది పాల్గొన్నారు.

నవదాన్యాల సాగులో విత్తనశుద్ధి

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల వ్యవసాయ శాఖాదికారిణి భవాని సూచనలతో నెలబల్లి యూనిట్ బూదనం లో శుక్రవారం నవదాన్యల సాగులో విత్తనశుద్ధి చేసి అదనపు దిగుబడి రైతులు సాదించేందుకు అవగాహన కార్యక్రమం ప్రకృతి వ్యసాయ సిబ్బంది యంసిఏ కట్టా క్రిష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. నవదాన్యలను భీజామృతంతో శుద్ధి చేసి ఘనజీవామృతం , బంకమట్టి , బూడిద తో కలిపి ఎండపెట్టి భూమి లో చల్లడం వలన వేసవికాలంలో కూడా విత్తనాలు పాడవకుండా వర్షం పడిన అనంతరం 100శాతం మొలక ఎత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్పిలు పెంచలయ్య , యమునమ్మ, శ్రీను,రమణమ్మ బూదనం గ్రామ పంచాయతీ వలంటీర్లు మరియు మహిళా రైతులు పాల్గొన్నారు.

విద్యతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: విద్యతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు, పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో డివై ఈవో ఆనంద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మిమిక్రీ ఆర్టిస్ట్ హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి చేసిన మిమిక్రీ అందరిని అలరించింది .ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిద్ధరామయ్య, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రఫీ, హెచ్ఎం పోకల తాతయ్య విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ పెంగర గుంట లో పదవ తరగతి చదువుకుం టున్న విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ లీలారాణి ముఖ్యఅతిథిగా హాజరైనారు. 11 పేపర్లకు బదులు 7 పేపర్ల విధానం ఈ సంవత్సరం అమల్లో ఉందని ప్రతి పేపర్ విలువైందని తెలిపారు. పరీక్షల ముందు ఆరోగ్యం గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలసుబ్రమణ్యం, సిఆర్పిలు గీత,గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు ఎంఈఓ లీలారాణి ని ఘనంగా సన్మానించారు.

పుట్టిన పిల్లల ఆధార్ అనుసంధానం వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రతి శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ మరియు గ్రామ వార్డు సచివాలయాల పని తీరుపై సమీక్ష

విశాలాంధ్ర- తిరుపతి : పాఠశాలల తనిఖీలను క్రమం తప్పకుండా చేపట్టాలని, పుట్టిన పిల్లలకు బర్త్ సర్టిఫికెట్ల జారీ మరియు ఆధార్ నమోదు, ఏపీ సేవ ద్వారా ప్రజలకు సేవలు, స్పందన, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించి సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశం మందిరంలో వర్చువల్ విధానంలో అన్ని మండలాల ఎంపిడిఓ లు, తసిల్దార్లు, మునిసిపల్ కమిషనర్ లతో, వైద్య అధికారులతో జిల్లా కలెక్టర్ పలు అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు వారానికి ఒకసారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నెలకు ఒకసారి, మహిళా పోలీసులు నెలకు ఒకసారి వారి పరిధిలోని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి ఏవైనా సమస్యలు గుర్తించినచో వాటిని కన్సిస్టెంట్ రిథమ్ యాప్ లో అప్లోడ్ చేసి వాటి పరిష్కారం సత్వరమే జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత హెచ్ఎంలు టికెట్ రైజ్ అయిన వాటిని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఏవైనా పెండింగ్ ఉంటే వాటిని మూడు నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. పెండింగ్ ఉన్నచో దానికి ఎంపీడీవోలు సంబంధిత ఎంఈఓ, హెచ్ఎంలు బాధ్యత వహించాలని చర్యలు ఉంటాయని తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా బెనిఫిషరీ ఔట్ రీచ్ ప్రోగ్రాం సర్వే లో బాలింతల సర్వేలో వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలని రాబోయే మూడు నాలుగు రోజుల్లోపు పురోగతి ఉండాలని సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి డిఎంహెచ్ఓ సర్వే సకాలంలో పగడ్బందీగా జరిగేలా సమన్వ యం చేసుకోవాలని సూచించారు. 6- 19 సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదు, 0-5 సంవత్సరాల పిల్లలకు ఆధార్ నమోదుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఆస్పత్రి, ఏరియా ఆసుపత్రి, పీహెచ్సీ, సిహెచ్,సి అర్బన్ హెల్త్ సెంటర్స్ లలో పుట్టిన పిల్లలకు సత్వరమే జనన ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని తదనుగుణంగా ఆధార్ నమోదుకు చర్యలు చేపట్టాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు వైద్యాధికారులను సంప్రదించినప్పుడు పుట్టిన పిల్లల జనన ధృవీకరణ పత్రాలను వారికి అందజేయాలని సంబంధిత అధికారులు బిఓపి యాప్ లో ఆధార్ వివరాలతో నమోదు చేయాలని అన్నారు. ఆధార్ వివరాలు ఉండి బివోపి యాప్ లో నమోదు పెండింగ్ ఉన్న వాటిని మూడు రోజులలోపు పూర్తి చేయాలని ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ఏపీ సేవ యొక్క సేవలు మరిన్ని పెంచి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, గ్రామ వార్డు సచివాల యాలను మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తనిఖీలు చేయాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ పాలనకు ఆదర్శంగా సేవలు అందాలని అన్నారు. స్పందన రిజిస్టర్ ను ఏర్పాటుతో పూర్తి వివరాల నమోదు మరియు ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుండి 5 వరకు తప్పనిసరిగా సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి స్పందన గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తీసుకోవాలని తెలిపారు.గడపగడపకు మన ప్రభుత్వం కింద మంజూరు చేసినా ఇంకా ప్రారంభం కాని పనులను సత్వరమే ప్రారంభించాలని, కొత్త పనుల మంజూరు చేసిన వాటిని కూడా సత్వరమే ప్రారంభించాల్సి ఉంటుందని, సంబంధిత బిల్లులను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు.వైయస్సార్ ఆసరా పథకం కింద మార్చి 26 వ తేదీ నుండి ఏప్రిల్ 5 వరకు వైయస్సార్ ఆసరా సంబరాలు పది రోజులు జరగనున్న నేపథ్యంలో ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు సంబంధిత శాసనసభ్యుల తో సమన్వయం చేసుకొని ప్రణాళికలు సిద్ధం చేసుకుని నేటి సాయంత్రానికి పథక సంచాలకులు డిఆర్డిఏ, మెప్మా వారికి పంపాలని సూచించారు.వైద్య శాఖ ను సమీక్షిస్తూ అసంక్రమిత వ్యాధుల సర్వే వివరాలను ఆన్లైన్లో యాప్ లో అప్లోడ్ చేయాలని సంబంధిత వైద్య అధికారులు వారి ఏఎన్ఎం లను సమీక్షించుకొని ఈరోజు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో డి ఎం హెచ్ ఓ శ్రీహరి సిపిఓ అశోక్ కుమార్, డిసిహెచ్ఎస్ ప్రభావతి, డిఇఓ శేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి, డి ఎల్ డి ఓ సుశీల దేవి, జిల్లా కోఆర్డినేటర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శరీర తత్వాన్ని ప్రేమిస్తూ అధ్యయనం చేస్తే సులువుగా లక్ష్యాలు చేరుకోవచ్చు

- కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్స్ ఆఫ్ మెడిసిన్ చైర్మన్ శ్రీ వైద్య జయంత్ యశ్వంత్ దేవ్ పూజారి

విశాలాంధ్ర -తిరుపతి : విద్యార్థులు తమ శరీర తత్వాన్ని అర్థం చేసుకుని అంకితభావంతో అందుకు అనుగుణంగా అధ్యయన విధానాన్ని అవలంబిస్తే అనుకున్న లక్ష్యాన్ని సులభంగా సాధించగలుగుతారని కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్స్ ఆఫ్ మెడిసిన్ చైర్మన్ శ్రీ వైద్య జయంత్ యశ్వంత్ దేవ్ పూజారి చెప్పారు. శుక్రవారం సాయంత్రం ఆయన శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయుర్వేద వైద్యాన్ని ఏ విధంగా అభ్యసించాలి అనే అంశంపై ఆయన మాట్లాడారు. ఆయుర్వేద సంహితలు, వాటి ఔన్నత్యాన్ని వివరిస్తూ, అవి అధ్యయనానికి ఏ విధంగా తోడ్పడతాయో సవివరంగా తెలియజేశారు. ఆయుర్వేద వైద్యానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పెరుగుతోందని చెప్పారు. ఈ వైద్యం మూలలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని పరిశోధన, అధ్యయనం చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆయన తెలిపారు.అంతకుముందు ఆయన శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద వైద్యశాలను సందర్శించారు. వైద్యశాలలో ఉన్న వసతులను పరిశీలించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. వైద్యశాల అందిస్తున్న ఉచిత సదుపాయాలను, ఇందుకుగాను టీటీడీ అందిస్తున్న చేయూతను కొనియాడారు. వైద్యశాల లోని పంచకర్మ, చిన్నపిల్లలవిభాగం, చెవి ముక్కు గొంతు విభాగం, స్త్రీ వ్యాధుల చికిత్సల విభాగం , కాయ చికిత్స విభాగాల ద్వారా అందిస్తున్న చికిత్సలను ఆయన తెలుసుకున్నారు. ఆయుర్వేద కళాశాల,వైద్యశాల చక్కని సేవలు అందిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుందరం, వైద్య శాల సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్, డాక్టర్ జగదీష్ కుమార్, డాక్టర్ శ్రీనివాస కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పొదుపు మహిళల సమావేశం

విశాలాంధ్ర-చిల్లకూరు: పొదుపు మహిళల సంఘాల నాయకులతో బూదనం గ్రామంలో శుక్రవారం సిసి గున్నయ్య సమావేశం నిర్వహిం చారు. ప్రధానంగా మహిళా సం ఘాల సభ్యులు తీసుకున్న ఋణాల రికవరీ పై ద్రుష్టి పెట్టి వసూళ్లు వేగవంతం చేయాలని కోరారు.

ఘనంగా గ్రంధి వెంకటేశ్వరరావు జయంతి

విశాలాంధ్ర-కోట: కోట మండలం చిట్టేడు గ్రామంలోని జి.వి.ఆర్ రొయ్యల పరిశ్రమలో ఆ సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ గ్రంధి వెంకటేశ్వరరావు 83వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా జివిఆర్ చిత్రపటానికి ఆయన కుమారుడు ఎం.డి చల్లారావు,సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానంచేశారు ప్రతి ఏటా స్వర్గీయ గ్రంధి.వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం ఎన్నో ప్రజాసేవ కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.గూడూరు ప్రాంతీయ వైద్యశాల రక్తనిధి నోడల్ అధికారి సందీప్ శ్రీనివాస్ పర్యవేక్షణలో 104 మంది దాతల నుండి రక్తాన్ని సేకరించారు ఈ కార్యక్రమంలో జిఎం కృష్ణన్,చిట్టి,సిబ్బంది పాల్గొన్నారు

క్షయ వ్యాధి పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ల్లో డాక్టర్ జావీద్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ అనునది ఒక అంటువ్యాధి అని, ఇది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులే అనే బ్యాటీరియా ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. ఈవ్యాధి యొక్క లక్షణాలు 2 వారాలకు మించి దగ్గు, జ్వరం, శరీర బరువు తగ్గడం వంటివి ఉంటాయని, ఈ వ్యాధిగ్రస్థుని నోట తుంపర్ల ద్వారా ఒకరినుండి ఒకరికి గాలి ద్వారా వ్యాపిస్తుందని చెప్పారు. ఈ వ్యాధికి చికిత్స గవర్నమెంట్ హాస్పిటల్ లో పూర్తిగా ఉచితంగా లభిస్తుందని డాక్టర్ జావీద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సులు, హాస్పిటల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం

విశాలాంధ్ర -చిత్తూరు: వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ నేతలు సురేంద్ర కుమార్ మోహన్ రాజ్ చెప్పారు. శుక్రవారం చిత్తూర్ పార్టీ కార్యాలయంలో వారి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనకు స్వస్తి చెప్పాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అన్ని రంగాల్లో వైఫల్యం కిందన ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. తెలుగుదేశం పార్టీ గతపట్ట బద్రుల ఎన్నికల్లో విజయకేతన్ ఎగురవేసిందని. నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో పంచమర్తి అనురాధ విజయం సాధించారని. జరుగు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో విజయం. సాధిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మేశక్. శశికర్ బాబు. రెడ్డి గుంట. రమేశ్. కంద స్వామి. తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చెంచులక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి టౌన్,కాశితోటలో వెలిసివున్న శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ అనంతరం వెంకటగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో బాగుండాలని అమ్మవారిని కోరుకున్నారు.వారితోపాటు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ప్రకృతి కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, డాక్టర్ మస్తాన్ యాదవ్ గారి స్నేహితులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు

లైబ్రరీ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన న్యాయవాది వై. షణ్ముగం యాదవ్

విశాలాంధ్ర -తిరుపతి : 2023-24కి తిరుపతి న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో లైబ్రరీ కార్యదర్శిగా ఏకగ్రీవం గా ఎన్నికైన న్యాయవాది వై. షణ్ముగం యాదవ్. తిరుపతి బార్ అసోసియేషన్ ఎన్నికలు 31-03-2023న జరుగుతాయి. ఎన్నికల దృష్ట్యా, 2023-2024 సంవత్సరానికి తిరుపతి బార్ అసోసియేషన్, తిరుపతి ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసిన పోటీ అభ్యర్థుల నామినేషన్లు. పోటీ చేసే అభ్యర్థుల నుంచి ఉపసంహరణ లేదు. కింది వ్యక్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వై. షణ్ముగం యాదవ్ - గ్రంథాలయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు చంద్ర మోహన్. టి- కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శ్రీనాథ్ ప్రసాద్ ఆర్.యన్.పి - క్రీడలు - సాంస్కృతిక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతన పంచాయతీ కార్యదర్శి తొలి సమావేశం

విశాలాంధ్ర-చిల్లకూరు: బూదనం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా యంపిడివో విష్ణు చిరంజీవి నియమించిన శ్రీనివాసరావు వలంటీర్లతొలిసారిగా శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినారు. ప్రతి ఒక్కరూ యంపిడివో జారీ చేసిన ఆదేశాలు పాటిస్తూ గ్రామంలో అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రపంచ క్షయ వ్యాధిదినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-చిల్లకూరు: ప్రపంచ క్షయదినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం చిల్లకూరు లో చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సయ్యద్ షాలోమ్ అరాఫత్ అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆషా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, , సచివాలయం సిబ్బంది, విహెచ్సి పర్యవేక్షకులు రవికుమార్, మునిలక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల ఘనంగా సంబరాలు

విశాలాంధ్ర - వెంకటగిరి: డాక్టర్ మస్తాన్ యాదవ్ ఆధ్వర్యంలో పాల కేంద్రం రాపూర్ రోడ్డు క్రాస్ వద్ద మన డాక్టర్ మస్తాన్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆఫీస్ నుండి బైకులపై ర్యాలీగా బయ లుదేరి వెంకటగిరి గ్రామ శక్తి శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి దగ్గర పూజలు చేసి స్వీట్లు పంచనా డాక్టర్ మస్తాన్ యాదవ్ అనంతరం మాట్లాడుతూ.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది 23 ఓట్లతో టీడీపీ అభ్యర్థి పంచమర్తి అనురాధ విజయం సాధిం చారు.ఊహించని విధంగా అనురాధ ఎమ్మెల్సీగా విజయం సాధించడంతో ప్రజలలో టీడీపీకి తిరుగులేని విజయం చేకూరుస్తారని ఆశిస్తూ వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.అనంతరం తిరువీధులలో ఆనంద ఉత్సాహాలతో కేరింతలు వేస్తూ మస్తాన్ యాదవ్ కార్యాలయం వద్దకు చేరుకొని టపాసులు కాల్చి పంచుమర్తి అనురాధ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

డక్కిలిలో గడపగడపకి మన ప్రభుత్వం

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డక్కిలి మండలం మోపూరు గ్రామంలో ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంమన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నేడు వెంకటగిరి నియోజకవర్గంలోని డక్కిలి మండలం మోపూరు గ్రామం లో ప్రారంభించి అందరికీ సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా ఏమైనా కారణం చేత అంద ట్లేదా అని తెలుసుకుంటూ అందట్లేదు అంటే ఎందుకు అందట్లేదు అని సంబంధిత వాలంటీర్ను అలానే అధికారులను అడిగి అక్కడే పరిష్కారం చేస్తూ ముందుకు సాగుతున్న మన రామన్న.

అవినీతికి అడ్డా...జీడి నెల్లూరు గడ్డ ...!

- డిప్యూటీ సీఎం ఇలాఖాలో అవినీతి జాడ్యం

- అవినీతి మచ్చ లేని స్వామికి వసూల్ రాజా(రాణు)ల ఝలక్

- చర్యలు కఠినతరం లేకనే పునరావృతం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జీడీ నెల్లూరు నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాల్లో కొందరు ప్రభుత్వ అధికారులు అవినీతి, అక్రమాలకు తెరలేపి రాజ్యమేలుతున్నారు.సామాన్య ప్రజల,ప్రజా ప్రతినిధుల అని తేడా లేకుండా ముక్కు పిండి లంచాలు తీసుకుంటున్నారు.సాక్షాత్తూ ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇలాకాలో నిత్యం అవినీతి అధికారుల బాగోతాలు వెలుగులోకి వస్తూనే వున్నాయి.దీంతో అవినీతి మచ్చలేని నారాయణ స్వామికి అధికారుల అవినీతి జాడ్యం శిరోభారంగా మారిందని చెప్పొచ్చు. ఈ క్రమంలో గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో రెండు రోజుల క్రితం తాజాగా శ్రీరంగరాజపురం తహసిల్దార్ షబ్బీర్ భాషా,గ్రామ రెవిన్యూ అధికారి గోవింద రెడ్డి లంచం తీసుకుని అవినీతి నిరోధక శాఖ కు పట్టుబడిన విషయం విదితమే.అయితే గతం లో ఆ తహసిల్దార్ అవినీతిపై పలుమార్లు ప్రజాప్రతినిధులే కలెక్టర్కు పిర్యాదు చేసిన నేపథ్యంలో విచారణ కూడా చేపట్టినట్లు చెబుతున్నారు.అలాగే వెదురుకుప్పం మండల కేంద్రం లో భవననిర్మాణం అనుమతుల కోసం పంచా యితీ కార్యదర్శి సుజనా లబ్ధిదారుల నుంచి సుమారు 5 లక్షలు వసూలు చేసి స్వాహా చేసారని,ఆ విచారణ నివేదిక కలెక్టర్ కు పంపినా చర్యలు లేవని భాదితులు చెబుతున్నారు.ఇదే విషయం పై డిప్యూటీ సీఎం నారాయణ స్వామి స్వయంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు లేఖ రాసినట్లు చెప్పారు. అయినా ఏడాది గడిచినా చర్యలు శూన్యం అని తెలుస్తోంది.అదే విదంగా నవంబర్ 2022 సంవత్సరంలో రైతును డబ్బులు అడుగుతూ పెనుమూరు తహసీల్దార్ రమణి అడ్డంగా అంతర్జాలం లో చిక్కారు.ఆ వీడియో రాష్ట్రం అంతా చక్కర్లు కొట్టి అవినీతి ని బయట పెట్టింది.అయినా ఆమె పై చర్యలు కఠినతరంగా తీసుకోకపోగా బదిలీతో ఉన్నతులు సరిపెట్టుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. వెదురు కుప్పం మండలంలో ఓ వ్యక్తి అంగన్వాడీ ఉద్యోగం కు డబ్బులు దండుకున్న వైనం పై డిప్యూటి సీఎం స్పందించి బాధితులకు అతని నుంచి తిరిగి ఇప్పించి మెప్పించారని ప్రచారంలో ఉంది. వెదురుకుప్పం రెవెన్యూ లో రికార్డుల మాయాజాలం,అవినీతికి పాల్పడిన గతం లో పని చేసిన తహసిల్దార్ లపై బదిలీ వేటుతో సరిపెట్టుకు న్నారని స్థానికులు అంటున్నారు.వెదురుకుప్పం ఎస్ఐపై విధినిర్వహణ లో భాగంగా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో బదిలీ చేశారు. గంగాధర నెల్లూరు ఎంపీడీవో శ్రీదేవి ,అదే కార్యాల యంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ బాలాజీ ద్వారా అవినీతి కి పాల్పడుతూ ప్రతి పనికి మామూళ్లు వసూళ్ల చేస్తున్నారని చిత్తూరు కలెక్టర్ హరినారాయణకు 12 మంది అధికార పార్టీ కి చెందిన ఎంపీటీసీ సభ్యులు స్పందన ద్వారా ఫిర్యాదు చేయడం విదితమే.అయితే ఎంపిడిఓ పై ఎటువంటి చర్యలు లేకపోగా,చిరుద్యోగి జూనియర్ అసిస్టెంట్ బాలాజీని సస్పెన్షన్ చేశారని ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ క్రమంలో ఇంకా వెలుగులోకి రాని అవినీతి అక్రమాలు మరెన్నో ఉన్నాయని ప్రజలు,ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామి తాము అవినీతి దూరంగా ఉంటారన్న నేపథ్యంలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న జీడి నెల్లూరు నియోజకవర్గం లో ప్రభుత్వ అధికారులు అవినీతి,అక్రమాలు,లంచాలు తీస్తూ ప్రజానీకాన్ని,ప్రజా ప్రతినిధులను పీడిస్తున్నా వారిపై శాఖాపరంగా చర్యలు కఠినంగా లేకపోవడం వల్లే పునరావృతం అవుతూనే ఉన్నాయని పలువురు చర్చిం చుకుం టున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అవినీతి నిర్మూలన ధ్యేయంగా పరిపాలన కొనసాగించాలన్న లక్ష్యం తో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ అవినీతి అక్రమాలు పునరావృతం అవుతూనే ఉండడం ప్రజా ప్రతినిధులకు,అధికారపార్టీ నేతలకు శిరోభారంగా మారిందని వాపోతున్నారు.యథేచ్ఛగా అవినీతికి పాల్పడుదుతున్న అధికారులపై చర్యలు పై అలసత్వం ఉండకూడదని ప్రజానీకం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా జీడి నియోజకవర్గం లో అవినీతి అధికారుల గా విమర్శలు ఎదుర్కొం టున్న అధికారుల జాబితా పై సమగ్ర విచారణ జరిపి తదుపరి తీసుకోవాల్సిన శాఖాపరమైన చర్యలు కఠినం గా ఉండాలని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

పగడ్బందీగా 10వ తరగతి పబ్లిక్ పరీక్ష నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో ప్రశాంతవాతావరణం లో పగడ్బందీగా పదవతరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ చెప్పారు.శుక్రవారం చిత్తూరు నాగయ్య కళా క్షేత్రం లో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణ కు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్స్,డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ మరియు కాసోడియన్ల శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ శిక్షణా తరగతు లకుముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా,ఎటువంటి అవాంఛనీయ సంఘటన లకు తావు లేకుండా పూర్తి బాధ్యతతో అప్రమ త్తంగా పరీక్షలు నిర్వ హణ జరగాలన్నారు ఏప్రిల్ 3వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరిగే పరీక్షలను సమర్థవంత నిర్వ హణ కు సన్నద్ధం కావాలన్నారు. పరీక్ష కేంద్రంలో పూర్తి బాధ్యత చీఫ్ సూప రింటెండెంట్ దేనని తెలిపారు.రెవిన్యూ,పోలీసు శాఖల సమన్వ యంతో విద్యాశాఖ పరీక్షల నిర్వహణకుపూర్తి ఏర్పాట్లుచేయాలనన్నారు. సీల్డ్ ప్రశ్నా పత్రాల బండిల్స్ ని నిర్దేశిత సమయంలో ఓపెన్ చేయడం వాటిని ఇన్విజి లేటర్స్ కు అందించ డం తదితర అంశాల ను పూర్తి బాధ్యతా యుతంగా నిర్వహిం చాలన్నారు.. ఇన్విజి లేటర్లతో సహా ఏ విద్యార్థి కూడా సెల్ ఫోను మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరం గాని పరీక్షా కేంద్రం లోనికి అనుమతి లేదని ఈ విషయాన్ని ఖచ్చితం గా చీఫ్ సూపరింటెం డెంట్ లు పర్యవేక్షణ చేయాలన్నారు. డీఈఓ విజయేంద్ర రావు మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు రిసోర్స్ పర్సన్స్ శిక్షణ తరగతుల ద్వారా అవగాహన పెంచుకొని, పరీక్షల ను సజావుగా నిర్వ హించేందుకు కృషి చేయాలన్నారు. సమగ్ర శిక్ష ఏపీసి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు విద్యార్థులకు ఎంత ముఖ్యమైనవని విద్యార్థులు ఎటు వంటి భయాందోళన లకు లోను కాకుండా పరీక్షా విధానంపై పూర్తి అవగాహన కల్పించాలనన్నారు. ఈ శిక్షణ కార్య క్రమంలో చిత్తూరు డివైఈఓ చంద్రశేఖర్, విద్యాశాఖ అధి కారులు పాల్గొన్నారు.

నేడు మూడవ విడత వై.యస్.ఆర్ ఆసరా పథకం

జిల్లాలో 39,842 మందికి 40.28 కోట్ల నగదు జమ : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : వై.యస్.ఆర్ ఆసరా మూడో విడత కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి శనివారం వర్చువల్ విధానంలో బటన్ నొక్కి ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని చిత్తూరు అంబేద్కర్ భవన్ నందు శనివారం ఉదయం నిర్వహిం చడంజరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మరియు ఎక్సైజ్ శాఖామాత్యులు కే.నారాయణస్వామి, రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భగనుల శాఖ మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన మరియు క్రీడా శాఖామాత్యులు శ్ఆర్.కే.రోజా, చిత్తూరు, రాజంపేట ఎంపి లు ఎన్. రెడ్డెప్ప, పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, తదితరులు పాల్గొననున్నారని తెలిపారు. మూడవ విడత వై.యస్.ఆర్ ఆసరా క్రింద రాష్ట్ర వ్యాప్తంగా గల 7,98,395 సంఘాల్లోని 78,94,169 మంది సభ్యుల ఖాతాలకు రూ.6,419.89 కోట్లు నగదును ముఖ్యమంత్రి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా జమ చేయనున్నారని తెలిపారు. ఈ నగదు జమ కార్యక్రమం మార్చి 25 వ తేది నుండి ఏప్రిల్ 05 వ తేది వరకు జరుగుతుందని తెలిపారు. మూడవ విడత వై.యస్.ఆర్ ఆసరా క్రింద జిల్లా 39,842 మంది సభ్యుల ఖాతాలకు రూ.40.28 జమ కానున్నదని తెలిపారు.

రైతులకు అండగా డిసిసి బ్యాంక్ : బ్యాంక్ చైర్మన్ రెడ్డమ్మ

విశాలాంధ్ర - చిత్తూరు : రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ డీసీసీ బ్యాంకు అభివృద్ధి పథంలో నడుస్తూన్నదని చిత్తూరు ఉమ్మడి జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మెన్ రెడ్డెమ్మ తెలిపారు .. శుక్రవారం డిసిసి బ్యాంకు పాలక మండలి సర్వసభ్య సమావేశం జరిగింది. .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ..చిత్తూరు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 43 బ్రాంచుల్లో డిసిసిబి బ్యాంక్ బంగారం పై రుణాలు అందిస్తోందని తెలిపారు డిసిసి బ్యాంక్ 2,500 కోట్ల రూపా యల టర్నవర్‌తో ముందంజలో ఉండడం హర్షనీయ మన్నా రు. జిల్లా సహకార బ్యాంక్ జిల్లా వ్యాప్తంగా 43 బ్రాంచ్ లో సుమారు 96 కోట్ల రూపాయలు బంగారు లోన్ లు ఇవ్వడం జరిగిందని తెలిపారు ..19 కోట్ల రూపా యలను ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు.. బ్యాంక్ మరింత బలోపేతా నికి కృషి చేస్తున్నామని . ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు జిల్లా సహకార బ్యాంకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడమే లక్ష్యంగా రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ మీడియా సమావేశంలో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జాతీయ క్షయ నిర్మూలన పై ర్యాలీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం కమ్యూనిటీ హాస్పిటల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ టీబీ ఓడిపోతుంది దేశం గెలుస్తుంది అని నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. టిబి లక్షణాలు దగ్గు,జ్వరం రాత్రిపూట చెమటలు పట్టడం,బరువు తగ్గడం ఆకలి లేకపోవడం, వంటి లక్షణాలు ఉంటే డాక్టర్ను సంప్రదించాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన రోగులు చికిత్స ఆరు నెలల పాటు మందులు వాడాలన్నారు. మందులు ఉచితంగానే లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ పాండియన్, డాక్టర్ మీనాక్షి, డాక్టర్ యూసఫ్, స్టాఫ్ నర్స్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో టిడిపి నాయకుడు మృతి

విశాలాంధ్ర - కార్వేటినగరం : అనారోగ్యంతో టీడీపీ నాయకుడు సుబ్బయ్య శెట్టి మృతి చెందడంతో శుక్రవారం ఉదయం ఆర్కేవీబీ పేట గ్రామానికి చెందిన సుబ్బయ్య శెట్టి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన లేని లోటు పార్టీకి చేరని లోటని పార్లమెంట్ రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు మేళం రవి యాదవ్, మాజీ ప్రధాన కార్యదర్శి హేమంత్ రెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంధాని,చంద్రమౌళి రెడ్డి,దాము,చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రాణీమహలక్కు పూర్వవైభవమే లక్ష్యం

-జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం సంస్థానాధీశుల రాచరిక కట్టాడాల్లో ఒక్కటైన రాణీమహల్ (అద్దాలమేడ)కు రాష్ట్ర ప్రభుత్వం పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తోందని జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు అన్నారు. రాష్ట్ర పురావస్తు శాఖ అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం డీఈవో విజయేంద్రరావు రాణీమహలు ఎంపీపీ లతబాలాజీతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవొ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి రాణీ మహల్ అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. సీఎం ఆదేశాల మేరకు రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు రాణిమహల్ యొక్క స్థిగతులను పరిశీలించి నివేదిక తయారు చేయాలని సూచించినట్లు డీఈవో పేర్కొన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం రాణిమల్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తోందని అన్నారు. అనంతరం రాణిమహల్ నిర్మాణాన్ని, అందులోని శిల్పకళలను పరిశీలించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. డీఈవొ వెంట వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం వైవీ వసుమతీదేవి, ఎంపీడీవో మోహన మురళీ, కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, ఏఈ నాగభూషణం. సీఆర్పీ కార్తీకరాయన్, పోలీస్ సిబ్బంది, పలువురు ఉన్నారు. రాణీ మహలు పరిశీలిస్తున్న డీఈవో విజయేంద్రరావు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లె జిల్లా పరిషత్ పాఠశాలలోశుక్రవారం పాఠశాల వార్షికోత్సవం హెచ్ఎం సుమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఎంఈఓ సిద్ధరామయ్య మాట్లాడుతూ విద్యలో విద్యార్థులు కష్టపడి రాణించాలని అప్పుడే జీవితం బంగారు భవిష్యత్తుగా ఉంటుందని అన్నారు. హెచ్ఎం సుమలత పాఠశాల ప్రగతి గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ అసిమ్ అలీ, సిఆర్ పి మునీర్ అహ్మద్ విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారిని జానకిరావు అన్నారు పులిచెర్ల మండలం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. వైద్యాధికారిణి మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్య చికిత్సలపై వివరించారు. అనంతరం వైద్య సిబ్బంది ,ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పురవీధులలో ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రెడ్డి అహ్మద్ ,ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి, హెచ్ఎం పోకల తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరడుగుంటలో ఫెర్రో అలాయ్ పరిశ్రమ ఏర్పాటుకు భూమి పూజ

165 కోట్ల రూపాయలు పెట్టుబడితో 56 ఎకరాలలో పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం

250 మందికి ప్రత్యక్షంగా 800 మందికి పరోక్షంగా ఉపాధి

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు : మండలంలోని ఆరడుగుంట గ్రామ సమీపాన ఫేర్రో అలాయి పరిశ్రమ ఏర్పాటుకు సిద్ధమైన ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ ఎండి కేజ్రీవాల్ ముందుకు రావడంతో శుక్రవారం రోజున రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోకసభ ప్యానల్ స్పీకర్ వైఎస్సార్సీపి లోకసభ పక్ష నేత పెద్దిరెడ్డి వెంకట్ మిథున్ రెడ్డి చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రెడ్డప్ప జిల్లా కలెక్టర్ హరి నారాయన్ సంస్థ ప్రతినిధులతో కలిసి భూమి పూజ చేయడం జరిగింది. సంస్థ ప్రతినిధులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి మాట్లాడుతూ పుంగనూరు ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిన సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు ఈ పరిశ్రమద్వారా తయారయ్యే డీఐ పైపులకు ప్రపంచవ్యాప్తంగా పూర్తిస్థాయి డిమాండ్ ఉందన్నారు ఇరిగేషన్ లో కూడా ఈ పైపులను పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారు అన్నారు ఈ పరిశ్రమ 165 కోట్లతో 56 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటు అవుతుందని తద్వార ప్రత్యక్షంగా 250 మందికి పరోక్షంగా 800 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు ఈ ప్రాంతంలో రెండు వేల ఎకరాలతో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని చెన్నై బెంగళూరు హైవే ఈ ప్రాంతానికి దగ్గరగా ఉండటం వలన పరిశ్రమల ఏర్పాటుచేసి అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు పుంగునూరు ప్రాంతంలో ఉన్న పరిస్థితులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలుసుకొని వారి నియోజకవర్గము నుండి పుంగనూరు ప్రాంతమునకు నీరు అందిస్తున్నారన్నారు ఈ ప్రాంతంలో విద్యుత్తు సమస్య లేకుండా ఉండడం కోసం పరిశ్రమలకు కావాల్సిన విద్యుత్తు సరఫరా లో భాగంగా 133 కెవి సబ్ స్టేషన్ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు వివిధ సబ్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే లా విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ సమిట్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని కేవలం ఇంధన శాఖలో తొమ్మిది లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి పాలనపై నమ్మకంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నారని తెలియజేశారు గతంలో నారా చంద్రబాబు నాయుడు ఎన్ని పెట్టుబడిల సమిట్లు పెట్టిన ఏ ఒక్కరూ ఒక పరిశ్రమ కూడా పెట్టలేదని విమర్శించారు పుంగనూరులో ప్రజలు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని కాళహస్తిలో ఒక పరిశ్రమ ఉన్నప్పటికీ మన ప్రాంతంలో పరిశ్రమ పెట్టడానికి ముందుకు రావడం జరిగిందని తెలియజేశారు కొంతమంది ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం జరుగుతున్నదని నేను ఇకపై ఇలాంటి వారికి సమాధానం చెప్పవలసిన అవసరం లేదని నిర్ణయించుకోవడం జరిగిందని వారందరికీ పని చేసి చేతులతో సమాధానం చెబుతామన్నారు ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ వేల కోట్లు పెట్టుబడులు పెట్టి వేలాదిమందికి ఉపాధి కల్పించాలని కోరుచున్నానన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామ పర్యటనలు

- రాష్ట్ర యువ నాయకులు రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర యువ నాయకులు బడుగు బలహీన వర్గాల నేత బి రామచంద్ర యాదవ్ శుక్రవారం రోజున మండలంలోని వనమలదిన్నె పంచాయతీ పరిధిలో ఉన్న బసినేపల్లి అలాగే మోదుగుల పల్లె పంచాయతీ పరిధిలో ఉన్న పూజ గాని పల్లి గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పర్యటించడం జరిగింది గ్రామాల్లో ఆయ నకు వాడ వాడ ప్రజలు ఘన స్వాగతం పలికారు ఆయన ప్రజలతో మమేకమౌతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర యువ నాయకులు రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి చెందలేదని ఎక్కడ వెళ్లిన ప్రజలు దండోపాలుగా తరలివచ్చి సమస్యలు వినిపిస్తున్నారని పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీలకు వచ్చే ఆర్థిక సంఘం నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలకు బదిలీ చేసుకోవడం వలన నిధులు లేక సర్పంచులు సైతం ఏ అభివృద్ధి చేయలేక ప్రజల మధ్యలో దోషులుగా నిలబడుతున్నారన్నారు గ్రామ సమస్యలు పరిష్కారమైనప్పుడే గాంధీజీ కాలాలగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందన్నారు గ్రామాల్లో పారిశుద్ధ పనులు కూడా చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం పారిశుద్ధ పనులు చేయకపోవడం వలన సీజనల్ వ్యాధులు కు ప్రజలు గురవుతున్నారన్నారు మేము చేస్తున్న గ్రామ పర్యటనలతోనైనా ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం దిగివచ్చి పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగనికైనా సిద్ధమన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ సి వై టీం సభ్యులు ఆయన అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణకు అందరి కృషి అవసరం: నగర మేయర్

విశాలాంధ్ర -చిత్తూరు: క్షయ వ్యాధి నివారణ మన అందరి బాధ్యతని చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ ఆముద చెప్పారు శుక్రవారం చిత్తూరు స్థానిక జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,డాక్టర్ ప్రకాశం,జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ రవి రాజు, డి సి హెచ్ ఎస్,డాక్టర్ నాయక్,డాక్టర్ అరుణ కుమార్ లతో కలసి ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా క్షయ వ్యాధి నిర్మూలనపై నిర్వహించిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ మన అందరి బాధ్యతని జిల్లాలో క్షయ వ్యాధి రోగులు లేకుండా వైద్య అధికారులు పని చేయాలన్నారు.క్షయ వ్యాధి బారిన పడిన రోగులు, డాక్టర్ల ఇచ్చే మందులను సక్రమంగా వాడుకోవాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రకాశం మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒక అంటువ్యాధని, అధిక జనాభా కలిగిన, మురికివాడల్లో నివసించే వారికి ఈ వ్యాధి వస్తుందన్నారు.రెండు వారాల కు మించి దగ్గు ఉండటం,దగ్గినప్పుడు గళ్ళ తో పాటుగా రక్తం పడడం,తరుచుగా జ్వరం రావడం,ఛాతీలో నొప్పి,బరువు తగ్గడం, ఆకలి మందగిం చడం వంటి లక్షణాలు ఉంటే మీ సమీపంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా గళ్ళ పరీక్షలు నిర్వహించి, మందులను అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ 2024 నాటి కల్లా చిత్తూరు జిల్లాలో క్షయ వ్యాధి రోగులు లేకుండ చేయాలన్నదే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జిల్లా 1580 మంది క్షయ వ్యాధి కలిగిన రోగులు ఉన్నారని, వారికి ప్రభుత్వం ద్వారా నాణ్యతమైన మందులు అందిస్తున్నామని, . క్షయ వ్యాధి ఉన్నవారు ప్రతిరోజు ఆరు నెలలు మందులు వాడుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు, అధికారులు, వైద్య సిబ్బంది నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వానికి పతనం మొదలైంది

- భీమినేని చిట్టి బాబు నాయుడు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: వైసీపీ ప్రభుత్వానికి పతనం మొదలైందని టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు నాయుడు అన్నారు ఎమ్మెల్యేలు కోటాలో ఎమ్మెల్సీగా పంచుమర్తి అనురాధ గెలిచిన సందర్భంగా శుక్రవారం నాడు టిడిపి నాయకులు కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సొంత నియోజకవర్గంలోని వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టారని దీన్నిబట్టి ప్రజల్లో మీపై ఎంత వ్యతిరేకత ఉందో మీరు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు అదేవిధంగా నిన్న జరిగిన ఎమ్మెల్యే కోటలోని ఎమ్మెల్సీ స్థానానికి టిడిపి తరఫున పోటీ చేసిన పంచుమర్తి అనురాధకు మా తెలుగుదేశం పార్టీ గుర్తుపై గెలిచిన 23 మంది ఎమ్మెల్యేలు మాకు ఓటు వేశారని మేము చెబుతున్నాం మీరేమో క్రాస్ ఓటింగ్ జరిగిందని అంటున్నారు మీకు దమ్ము ధైర్యం ఉంటే వారిని బయటపెట్టి వారిని బహిష్కరించండి అని ఆయన అన్నారు ఈరోజు మీ ప్రభుత్వానికి మీ పార్టీ ఎమ్మెల్యేలే బుద్ధి చెప్పారని దీనికన్నా దౌర్భాగ్యం ఇంకొకటి ఉండదని అదేవిధంగా ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను మేము ఇస్తున్నామని ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో ప్రజలు తెలుసుకున్నారని అభివృద్ధి జరగాలన్న యువత భవిష్యత్తు బాగుండాలన్న రైతులు ఆనందంగా ఉండాలన్న చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలని అప్పుడే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టి టిడిపి ప్రభుత్వానికి అఖండ విజయం అందించడానికి ఈ రాష్ట్ర ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు తరువాత సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి అన్న నినాదాలతో టిడిపి కార్యకర్తలు పోరెత్తించారు.

డ్రగ్స్ వినియోగంపై యువతకు, కౌన్సిలింగ్ ఇవ్వాలి

- డి ఆర్ ఓ.యస్.రాజశేఖర్

విశాలాంధ్ర -చిత్తూరు : డ్రగ్స్ ఉపయోగించడం వల్ల యువత మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడవలసి ఉంటుందని డ్రగ్స్ వినియోగం వాళ్ళ జరిగే అనర్థాల గురించి యువతకు కౌన్సిలింగ్ ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజ శేఖర్ తెలిపారు.శుక్రవారం డిఆర్ఓ సమావేశం హాల్ నందు జిల్లా విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో సిపిఓ,డిఆర్డీఏ,డ్వామా, మెప్మా,విద్య,వైద్య,ఎస్ సి,ఎస్టీ,బిసి ,స్త్రీ శిశు సంక్షేమ, మున్సిపల్,సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో, కలిసి జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు సంబంధించిన శాఖలు తీసుకున్న యాక్షన్ ప్లాన్, తీసు కోవాల్సిన చర్యలపై సమన్వయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ డ్రగ్స్ ఉపయోగించడం వల్ల మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులతో పాటుగా సమాజంలో చులకన భావన కలుగుతుందన్నారు. ముఖ్యంగా యువత దేశాభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని,అలా కా కుండా కొంత మంది యువత మాదకద్రవ్యాల కు బానిసలై వారి జీవితాలను చెడు మార్గం లోనికి తీసుకొని వెళ్లడం జరుగుతున్నదని, దీని నుండి యువత ను కాపాడేందుకు సంబంధితా శాఖల అధికారులు,తల్లిదండ్రులు, యన్ జి ఓ లు పని చేయాల న్నారు. హై స్కూల్స్ లోను, కళాశాల లోను, యువత డ్రగ్స్ బారిన పడ కుండా వారంలో ఒక్క రోజు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా విద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు, ప్రభుత్వ, ప్రైవేటు,స్కూల్స్, కళాశాలలో యాజమాన్యం తో మాట్లాడి డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే పరిమాణాల పై యువతకు పూర్తి అవగాహన కలిగేలా కౌన్సిలింగ్ ఇప్పించాలన్నారు. పట్టణాల్లో ముఖ్య కూడలిలోను, ప్రభుత్వ, ప్రవేటు విద్య సంస్థలలో బ్యానర్ల, పోస్టర్లు హోర్డింగులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు తమ పిల్లలలో వచ్చే మార్పులు గమనించాలని, డ్రగ్స్ అలవాటుకు పడి ఉంటే మొదటి దశలోనే వారికి కౌన్సెలింగ్ ద్వారా అవగాహన చేయాలన్నారు. డ్రగ్స్ అమ్మడం,కొనడం రెండు నేరంవ్వుతుందని ఎక్కడైనా డ్రగ్స్ సంబంధించి సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ 14500 నెంబర్ కు ఫిర్యాదుచేయవచ్చు నని తెలిపారు.స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ఫలి తాలకు సంబంధించి యువత కు పూర్తి అవగాహన కార్యక్రమాలు ప్రతి కళాశాలలో నిర్వహించాలని, జిల్లాలో డ్రగ్స్ అమ్మే ప్రాంతా లు గుర్తించి,డ్రగ్స్ జిల్లాలోకి రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా 18-21సంవత్సరాలు కలిగిన యువత, స్లామ్ ఏరియా లలోను,బయట పి జి.వసతి గృహాలలో ఉన్న యువత డ్రగ్స్ వాడకంపై గట్టి నిఘాను పెట్టాలన్నారు. సంబంధితా శాఖల ద్వారా గ్రామ, మండల,జిల్లా స్థాయిల లో నిర్వహించే సమావేశాలలో డ్రగ్స్ నిర్మూల పై డ్వాక్రా సంఘాల మహిళలకు, వలంటర్లు కు,ఆశ,అంగన్వాడీ వర్కర్లు కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సిపిఓ.ఉమాదేవి, డిఆర్డీఏ,మెప్మా డ్వామా, ఐ సి డి ఎస్,పిడీలు,తులసి ,రాధమ్మ, గంగభవాని, నాగ శైలజా, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డి ఎస్ ఎఫ్ ఓ ఆయుసా బేగం, గిరిజన,బిసి సంక్షేమ శాఖల అధికారులు, మూర్తి,చిన్నారెడ్డి,ఎస్ సి కార్పొరేషన్ ఈ డి,నరసింహులు,డి సి హెచ్ ఎస్,డాక్టర్, నాయక్,డాక్టర్ మురళి,పాస్ యన్ జి ఓ లు.బాలకృష్ణ మూర్తి, ఇతర సంబంధిత అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గెలవడంపై టిడిపి సంబరాలు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పంచుమర్తి అనురాధ గెలవడంపై పట్టణ మరియు మండల తెలుగు దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మొన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్సీలుగ మూడు స్థానాల్లో పోటీ చేసి మూడు స్థానాలు అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగిందని అదే తరహాలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి తరఫున పోటీ చేసిన పంచుమర్తి అనురాధకు వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యేలు సైతం ఓటు వేసి గెలిపించడం జరిగిందన్నారు ప్రభుత్వం పైన ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను గమనించే అధికార పార్టీకి చెందిన శాసనసభ్యులు సైతం మా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించడం జరిగిందన్నారు రాష్ట్రంలో వైఎస్సార్సీపీ పాలన దుర్మార్గలు దౌర్జన్యం అక్రమ కేసులుతో సాగుతున్నది కాబట్టే రాష్ట్రంలో ప్రజలు టిడిపి వైపున నిలబడడం జరిగిందన్నారు రాబోయే 2024 సాధారణ ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలు గెలవడం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీకాంత్ సివిరెడ్డి సుబ్రహ్మణ్యం రాజు కేశవ మూర్తి రామయ్య గంగులప్ప గాజుల రమణ దేశాధి ప్రకాష్ రమణ చంద్ర నూరుల్లా ఏమాద్రి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంఘమిత్రను తొలగించాలి

:పొన్నా యుగుందర్



విశాలాంధ్ర-వెదురు కుప్పం: మండలం లోని తిప్పినాయుడు పల్లి కి చెందిన సంఘమిత్ర భవితను తొలగించాలని జీడి నెల్లూరు నియోజ కవర్గం జనసేన ఇంచార్జి యుగంధర్ పొన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్ రావు,ఏపీఎం కవితను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘమిత్ర తండ్రి ఎంపిటిసి సభ్యులు గా ఉండి, తన కుమార్తె విద్యనభ్యసిస్తూ సంఘమిత్ర ఉద్యోగం ఎలా చేస్తుందని ప్రశ్నించారు. వారంలోపు ఉద్యోగం నుంచి తొలగించకపోతే జనసేన ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలఉపాధ్యక్షులు సతీష్, జిల్లా సంయుక్త కార్యదర్శులు వెంకటేష్, రాఘవ, మండల సీనియర్ నాయకులు యాతిశ్వర్ రెడ్డి,మండల కార్యదర్శులు శరత్, రాజు, జనసైనికులు ఉన్నారు.

28న ఎ.జి. పెన్షన్ అదాలత్ : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఈ నెల 28 న ప్రభుత్వ ఉద్యోగులకు సంబందించిన పెన్షన్ అదాలత్ కార్యక్రమం ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్, విజయవాడ వారు జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 11 గంటల నుండి నిర్వహించనున్నట్లు సద్వినియోగం చేసుకోవలసనిదిగా జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పెన్షన్ అదాలత్ కార్యక్రమంలో ప్రభుత్వ పించన్లు, జనరల్ ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటి, ఫ్యామిలీ వెల్ఫేర్ రిటర్న్, మిస్సింగ్ డెబిట్స్ వంటివి పరిష్కరింపబడతాయని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు. ఇతర వివరాలకు జిల్లా ఖజానా అధికారి 9440013592 వారిని సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలియజేశారు.

25 నుండి వై.యస్.ఆర్ ఆసరా 3వ విడత జమ

: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : వై.యస్.ఆర్ఆసరా మూడవ విడత రాష్ట్ర వ్యాప్తంగా 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలకు లబ్ది చేకూరేలా రూ.6,419.89 కోట్లు నేరుగా మహిళా సంఘాల పొదుపు ఖాతాలలో జమచేసే కార్యక్రమాన్నిగౌ.ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు ఈ నెల 25 న ఏలూరు జిల్లా దెందు లూరు నుండి బటన్ నొక్కి జమ చేయనున్నారని అందులో భాగంగా తిరుపతి జిల్లాలోని 33,757 పొదుపు సంఘాలలోని 3,18,992 మంది కి రూ.300.53 కోట్లు లబ్ది కలగనున్నదని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించే విధంగా జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయనున్నామని తెలిపారు.

కార్మిక మహిళల కాళ్ళు కడిగి సత్కరించిన డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర - తిరుపతి : బసవ తారక మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం 4వ వార్డు కొర్లగుంటలో మహిళలను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన సమావేశంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా మునిసిపల్ కార్పొరేషన్లో కార్మికులుగా పనిచేస్తున్న మహిళల కాళ్ళు కడిగి సత్కరిస్తూ, చీరలు పంపిణీ చేసారు. భర్త చనిపోయిన మహిళలకు 10 వేల రూపాయల నగదును చెక్కుకు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్ర రెడ్డి, కార్పొరేటరు పుల్లూరు అమర్నాథ్ రెడ్డి, తిరుపతి మునిరామిరెడ్డి, దూది కుమారి, కో ఆప్షన్ సభ్యులు రుద్రమరాజు శ్రీదేవి, టౌన్ బ్యాంకు డైరెక్టర్ జ్యోతి ప్రకాష్, కార్పొరేటర్ తిరుపతి మునిరామి రెడ్డి, పులికంటి గోపీనాథ్ రెడ్డి, చిమటా రమేష్, కరాటే శీను, చక్రి, గఫూర్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలు

విశాలాంధ్ర - నాయుడుపేట : ప్రముఖ చలనచిత్ర నటులు రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయన అభిమానులు నాయుడుపేట పట్టణంలోని చేయూత అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 27వ తారీ ఖున మెగా,పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన సందర్భంగా 7రోజులు పాటు పలు సేవకార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం నాయుడుపేటలోని చేయూత అనాధ ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంచరణ్ పట్టణం అద్యక్షుడు పఠాన్ అబ్బాష్,రామ్ చరణ్ మండల అధ్యక్షుడు, జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా సం యుక్త కార్యదర్శి బురకాల లీలామోహన్ ,చిరంజీవి యువత అధ్యక్షుడు శెట్టిపల్లి యశ్వంత్ కుమార్,సాయిధరమ్ తేజ్ యువత పట్టణం అధ్యక్షుడు ముస్తప్ప, మేగాభిమానులు షేక్ గౌస్ , ,జహీర్,ఇస్మాయిల్, రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- నాయుడుపేట : తిరుపతిజిల్లా టి.బి. కంట్రోల్ అధికారిని డా.అరుణ సులోచనదేవి ఆదేశాలు మేరకు, శుక్రవారం ప్రపంచ క్షయవ్యాధి నివారణాదినోత్సవం సందర్భంగా స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు క్షయవ్యాధి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈర్యాలీ నందు గొట్టిప్రోలు ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిని డాక్టర్ ప్రవళిక, హెచ్.ఈ.ఓ. రాజగోపాల్, అర్బన్ హెల్త్ సెంటర్ నుంచి డాక్టర్ నిత్యప్రశాంతి, డాక్టర్ మౌనిక,టిబి సూపర్వైజర్ బొమ్మన రమణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజలను చైతన్యపరుస్తూ వైద్యులు మాట్లాడుతూ, క్షయవ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ఏవిధమైన లక్షణాలు ఉంటె వ్యాధి సంక్రమిస్తుందనే విషయాన్ని అవగాహనలో భాగంగా తెలియజేయాల్సి ఉంటుందని అన్నారు. క్షయ వ్యాధిని నయంచేయగలమని , నయమైన తరువాత వారి జీవన విధానం యధావిధిగా ఉంటుందని అన్నారు. క్షయ వ్యాధి యూనిట్ లు నాయుడుపేట తో పాటు శ్రీకాళహస్తి, గూడూరు, కోట, వెంకటగిరి,సూళ్ళురుపేట లలో అందుబాటులో ఉన్నాయని క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు పూర్తిగా ఉచితమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులతో పాటు ఏఎన్ఎంలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-బుచ్చినాయుడుకండ్రిగ:మండలంలోని భవాని శంకరాపురం గ్రామం దళితవాడలో శుక్రవారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర దేవాలయ నిర్మాణానికి సర్పంచ్ రాజయ్య ఆధ్వర్యంలో పునాదికి భూమి పూజ ఏర్పాటు చేశారు గ్రామస్తులైన, చింతా రవి,చింతామణి, మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వారు గ్రామ అభివృద్ధిలో భాగంగా గుడి నిర్మాణానికి సుమారు పది లక్షల రూపాయలు మంజూరు చేశారు నిధులు మంజూరు కావడంతో త్వరితగతిన నిర్మాణం పనులు ప్రారంభించామన్నారు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్త మండల సభ్యుడు రాజకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారన్నారు ఈ భూపాల కార్యక్రమంలోగ్రామస్తులు మహిళలు సి.గురవయ్య, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు పెద్దపీట

తీవ్రమైన నేరాల కేసులను త్వరితగతిన దర్యాప్తు చేయాలి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి : ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేసే అవకాశం రావడం వరంగా భావించి ప్రజలకు జవాబు దారీ తనంగా,వారితో మర్యాదగా, హుందాగా వ్యవహరిస్తూ, వారి యొక్క సమస్యలు ను ప్రశాంతంగా అడిగి తెలుసుకుని, బాధితులకు ఎల్లవేళలా మేమున్నామని ధైర్యాన్ని, భరోసాని ఇవ్వడమే ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ అంతిమ లక్ష్యం.ఈ రోజు శ్రీ సిటీ నందు మూడు సబ్ డివిజన్(శ్రీ సిటీ, నాయుడుపేట, గూడూరు)ల పరిధిలోని పోలీస్ అధికారులలో నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి నిర్వహించారు. ఈ సమావేశాన్ని గురించి ఆయన మాట్లాడుతూ భౌగోళికంగా శ్రీ సిటీ సెజ్ చెన్నై మహా నగరానికి సమీపంగా, సరిహద్దు ప్రాంతంగా ఉన్నందున అంతర్జాతీ యంగా గుర్తింపు పొందిన ప్రాంతం. ఇక్కడ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సరఫరా, అమ్మకం వంటివి జరిగే అవకాశం లేకుండా చేయాలని అలాగే జాతీయ, రాష్ట్ర రహదారులు ఉన్నందున తగిన ఏర్పాట్లు చెసి విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టి కట్టడి చేయాల న్నారు.ముఖ్యంగా శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ స్టేషన్ ఉన్నందున సముద్ర తీర ప్రాంతం వెంబడి ఎలాంటి అక్రమ చొర బాటు కానీ, అక్రమ రవాణా కానీ జరగకుండా ఎల్లవేళలా తీర ప్రాంతాల వెంబడి సాంప్రదాయ పోలీస్సింగ్ పద్ధతిని కొనసాగిస్తూ, నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరక్కుండా నివారణ చర్యలు తీసుకోవాల న్నారు. నగర/గ్రామా లలో చిన్న చిన్న గొడవలు, గ్రూప్ తగాదాలు కానీ ఉంటే తక్షణమే అక్కడికక్కడే ఇరుపక్షాలను రాజీ చేసి తీవ్రమైన సమస్యగా మారకుండా ఉత్తమమైన గట్టి నివారణ చర్యలు చేపట్టి పరిష్కరించాలన్నారు.గ్రామ పోలీస్ అధికారి(విలేజ్ పోలీస్ ఆఫీసర్) వ్యవస్థను సంపూర్ణంగా అమలు చేసి గ్రామస్థాయిలో శాంతి భద్రతలకు సంబంధించిన విషయాల సమాచారాన్ని యువతీ యువకుల ద్వారా సేకరించి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రణాళికబద్ధంగా శాంతి భద్రతలను కాపాడుకుంటూ పోలీసులపై ఎనలేని గౌరవాన్ని, నమ్మకాన్ని పెంపొందించే ప్రయత్నం చేయాలన్నారు.నేటికీ గ్రామ పోలీసు అధికారి వ్యవస్థ గురించి ప్రజలలో సరైన అవగాహన లేనందున సదరు ఎస్.హెచ్.ఓలు, సీఐలు గురించి పాఠశాల, కళాశాల, విద్యాసంస్థల యందు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వారి పరిది లోని గ్రామాల యొక్క గ్రామ పోలీసు అధికారి ను పరిచయం చేయాల్సిన బాధ్యత మీ పైనే ఉందని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు శ్రీ వెంకటరావు పరిపాలన, శ్రీమతి విమల కుమారి నేర విభాగం, ఎస్బి డిఎస్పీ సురేంద్ర రెడ్డి, మూడు సబ్ డివిజన్ల డిఎస్పీలు, డి.సి.ఆర్.బి సిఐ చంద్రశేఖర్ పిళ్లై, సిఐలు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధ ఆలయాల జీర్ణోద్ధరణ

- పనుల పరిశీలన చేసిన చైర్మన్ అంజూరు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధ ఆలయాల్లో బాలాలయ స్థాపన చేసి జీర్ణోదరణ ఆధునీకరణ పనులు చేపడుతన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధం ఆలయమైన కాలభైరవ ఆలయము, చక్రేశ్వర స్వామి దేవాలయ ము, చిల్లేశ్వర స్వామి దేవాలయం, వీరభద్ర దేవాలయంలకు బాలాలయ స్థాపన చేసి జీర్ణోద్దరణ ఆధునీకరణ పనులు చేసేలా ఆలయ ప్రధాన అర్చకులు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలన చేశారు. శ్రీకాళహస్తి క్షేత్రంలో పురాణ ప్రసిద్ధి చెందిన 17 అనుబంధ ఆలయాలకు మహా కుంభాభిషేకం చేసి పునర్ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చైర్మన్ అంజూరు శ్రీనివాసులు అన్నారు. శ్రీకాళహస్తి క్షేత్రంలో వివిధ ప్రాంతాల్లో వెలిసి ఉన్న పురాణ ప్రసిద్ధి చెందిన దేవస్థానం అనుబంధం ఆలయాలు కు మహా కుంభాభిషేకం నిర్వహించేందుకు జీర్ణోద్ధరణ పనులు చేపట్టేందుకు ఆలయ ప్రధాన అర్చకులు దేవస్థానం చైర్మన్ పరిశీలన చేశారు. శ్రీకాళహస్తి దేవస్థానం పరిధిలో 17 అనుబంధ ఆలయాలకు మహా కుంభాభిషేకం నిర్వహించాల్సి ఉందని గుర్తించిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్ ఆలయాలను ఆధునీకరణ చేసి మహా కుంభాభిషేకాలు నిర్వహించే విధంగా ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతు న్నారు. మహాశివరాత్రి ముందు మూడు ఆలయాలకు కుంభాభిషేకం నిర్వహించగా, తాజాగా మరో నాలుగు అనుబంధ ఆలయాలకు మహా కుంభాభిషేక నిర్వహించేందుకు చేపట్టాల్సిన జీర్ణోధరణ పనులు కోసం ప్రధాన అర్చకులతో కలిసి పరిశీలన చేపట్టారు. భైరవకోనలో వెలిసి ఉన్న శ్రీ కాలభైరవ ఆలయంలో జీర్ణోద్ధరణ పనులు చేపట్టడానికి అంజూరు తారక శ్రీనివాసులు అనువంశిక ప్రధాన అర్చకులు స్వామినాథన్ గురుకుల్, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్ ఆలయాన్ని పరిశీలన చేసి బాలాలయ స్థాపనకు చేపట్టాల్సిన పనులపై ఇంజనీర్లకు సూచించారు. అలాగే శ్రీకాళహస్తి పానగల్ లో వెలసి ఉన్న పురాణ ప్రసిద్ధమైన శ్రీ చెల్లేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలన చేశారు. ఇప్పటికే ఈ ఆలయాన్ని సుమారు 19 లక్షలు వెచ్చించి ఆధునీకరణ పనులు చేశారు. గర్భాలయ పనులు చేయాల్సి ఉండడంతో బాలాలయ స్థాపన చేసి జీర్ణోద్ధరణ పనులు చేయనున్నారు. అలాగే ముత్యాలమ్మ గుడి వీధిలోని శ్రీ చక్రేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలన చేశారు. ఈ ఆలయంలో 19 లక్షలతో ఆర్చి నిర్మాణం, ఫ్లోరింగ్ ఏర్పాటు వంటి పనులను చేపట్టారు. ఈ పనులతో ఆలయం రూపు రేఖలు గణనీయంగా మారి ఆలయం ఎంతో ఆకర్షణీయంగా మారింది. అలాగే శ్రీకాళహస్తి దేవస్థానం బిక్షాలు గాలిగోపురం సమీపంలో ఉన్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ఆధునీకరణ పనులు పూర్తి చేయగా, బాలాలయం చేసి గర్భాలయ పనులు చేపట్టనున్నారు. ఇక్కడ ఎక్కడ లేని విధంగా వీరభద్ర స్వామి సతీసమేతంగా ఉన్న ఆలయం కావడం ఎంతో పురాణ ప్రసిద్ధి చెందింది. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ఆలయాన్ని చైర్మన్ గట్టి సంకల్పంతో ఆధునికరించి మహా కుంభాభిషేకం నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఈ ఆలయాలను పరిశీలన చేసిన ప్రధాన అర్చకులు బాలాలయ స్థాపనకు ముహూర్తాన్ని ఖరారు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీర్స్ అధికారులు డిఈ రాజా పవన్ కళ్యాణ్, వర్క్ ఇన్స్పెక్టర్లు సూర్య ప్రసాద్, దేవస్థానం సిబ్బంది బాలాజీ, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, మరియు కాంట్రాక్టర్లు నాగేశ్వరావు,సెన్నేరు కుప్పం శేఖర్, మొగారాల గణేష్, తేజు, పట్టణ ప్రముఖులు కొల్లూరు హరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారీపై రెండో రోజు శిక్షణ

విశాలాంధ్ర- సత్యవేడు: బృందావన్ కేంద్రాల్లో చెత్త నుంచి సంపద తయారీపై రెండో రోజు కూడా శిక్షణ కార్యక్రమం కొనసాగింది.జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా మోడల్ పంచాయతీగా ఎంపికైన సత్యవేడులో ఈ శిక్షణా కార్యక్రమం జరుగుతుంది. ఇందులో భాగంగా శుక్రవారం సత్యవేడు బృందావనం కేంద్రంలో గ్రామ సర్పంచ్ మంజుల రమేష్ అధ్యక్షతన పంచాయతీ సెక్రెటరీ మునిరవికుమార్ పర్యవేక్షణలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రిసోర్స్ పర్సన్ రవికుమార్ చెత్త నుంచి సంపద తయారీపై అనుసరించాల్సిన వివిధ పద్ధతులను వివరించారు.ముఖ్యంగా పంచాయతీ పరిధిలో డ్రైనేజీ శుభ్రం చేయడం,ఇండ్ల నుంచి పోగవుతున్న చెత్త కు సంబంధించి పొడిచెత్త,తడిచెత్త వేరు చేయడం, బృందావనానికి తరలించడం,చెత్తను తొట్టిలో నింపి వర్మీ కంపోస్టు సేంద్రియ ఎరువును తయారు చేయడం పై వివిధ ప్రక్రియలను రిసోర్స్ పర్సన్ వివరించారు. అలాగే పంచాయతీని పరిశుభ్రంగా తీసుకురావడంలో క్లాప్ మిత్రాలు ప్రధాన భూమిక వంటి పలు అంశాలపై వివరించడం జరిగింది.నాలుగు రోజులు పాటు శిక్షణా కార్యక్రమం కొనసాగుతుందని పంచాయతీ సెక్రటరీ ముని రవికుమార్ పేర్కొన్నారు. ఒక్కో రోజూ రెండు మండలాలకు సంబంధించి సర్పంచులు ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు,వెటర్నరీ అసిస్టెంట్ ,ఇంజనీర్ అసిస్టెంట్ హాజరవుతున్నారు. నేపథ్యంలో శుక్రవారం జరిగిన శిక్షణ కార్యక్రమానికి నాగలాపురం,నారాయణవనం మండలాలకు సంబంధించి సర్పంచులు సుధా చిన్న దొరై, ఉప సర్పంచ్ సునీత,పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

అన్ని సమస్యలు పరిష్కరిస్తా: రామ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - వెంకటగిరి : ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరిలోని వారి నివాసానికి విచ్చేసిన నాయకులు ,కార్యకర్తలు నేదురుని కలిసి వారి యొక్క సమస్యలను అర్జీలు ఇచ్చి వారికి వివరించినారు. అనంతరం మీ యొక్క సమస్యలన్నిటిని తీరుస్తానని భరోసా ఇచ్చారు.

అట్టహాసంగా పాఠశాల 19వ వార్షికోత్సవం

ప్రతిభచాటిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఓబులాయపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 19వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాల్గొన్న జెడ్పిటిసి సభ్యులు కె.వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదవాలని, చదువొక్కటే భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని తెలిపారు. పదోతరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన వారికి రూ.10 వేలు చొప్పున అందించి, విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఇన్‌స్పైర్ అవార్డు పొందిన విష్ణుప్రసన్నను రూ.5 వేలుతో అభినందించి, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని విద్యార్థిని అశీర్వదించారు. పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను ఆశీర్వదించారు. పాఠశాలలో సరస్వతి విగ్రహం ఏర్పాటుకు రూ.5000లు విరాళంగా అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో అలరించి, వారి తల్లిదండ్రులను ఉల్లాసభరితం చేశారు. పుల్లూరు పాండురంగారెడ్డి రూ.10 వేలు పదోతరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు సర్పంచ్ కె.పోలిరెడ్డి, కె.సురేంద్రయాదవ్, బి.సుబ్రమణ్యం నాయుడు, నాదమునిరెడ్డి, పాఠశాల కమిటి చైర్మన్ కె.దేవరాజు, సభ్యులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అప్రమత్తతో క్షయ వ్యాధిని అంతమొందిద్దాం : డా. చత్ర ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర - రేణిగుంట : క్షయ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉంటూ క్షయ వ్యాధిని అంతమొందిద్దామని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చత్ర ప్రకాశ్ రెడ్డి ప్రజలకు తెలిపారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనీ టిబి యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు చేయి చేయి కలుపుదాం, టీబీని తరిమికొడదాం, వేయించుకో టి.పి.జి టీకా, నిరోధించు టిబి రాకుండా, టీబి పై పోరాటం మనందరి బాధ్యత, మన పంతం- టీబీ అంతం అనే నినాదాలు చేస్తూ రేణిగుంట వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా ర్యాలీని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చత్ర ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. టిబి వ్యాధిగ్రస్తులకు పోస్టుకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ క్షయ అనేది అంటువ్యాధి అని, అది గాలి ద్వారా ఒక క్షయ వ్యాధిగ్రస్తుడి నుంచి ఇంకొకరికి వ్యాధి వస్తుందని అన్నారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు క్షయ త్వరగా సంక్రమిస్తుందని తెలిపారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి క్షయ అనుమానితులను గుర్తిస్తూ పరీక్షలు చేసి క్షయ నిర్ధారణ అయితే చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. సూపర్వైజర్ సుమశ్రీ లక్ష్మి మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులు ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడుతూ సరైన పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధి నయం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, సిహెచ్ఓ హేమావతి, పిహెచ్ఎన్ ఉషారాణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరం

- యల్లంపాటి కోటేశ్వరబాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరమని జాతీయ వినియోగ దారుల హక్కుల కమిషను రాష్ట్ర డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు అన్నారు. జాతీయ వినియోగ దారుల హక్కుల కమిషను ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి, ఓబులా యపల్లె, ముచ్చివోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యా ర్థులకు ప్యాడ్, పెన్, పెన్సిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కోటేశ్వరబాబు మాట్లాడుతూ... విద్యార్థులకు 10వ తరగతి ఎంతో కీలకమైందన్నారు. తమ భవిష్యత్తు ఎలా తీర్చిదిద్దుకోవాలో ఈ తరగతిలోనే నిర్ణయించు కోవాల న్నారు. అందుకే ప్రతి విద్యార్థి లక్ష్యం ఏర్పాటు చేసుకుని చదవాలని ఆయన సూచించారు. ఇది మొట్ట మొదట రాసే పబ్లిక్ పరీక్ష అయినం దున విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాల న్నారు. పాఠ్యాంశాలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే పరీక్షలు ప్రారంభం కాక మునుపే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. పట్టుదలతో చదివితే ప్రతి విద్యార్థి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత అవుతారని ఆయన అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదివి ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పదవ తరగతిలో పాఠ శాలకు మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆధ్వర్యంలో రూ.5వేలు బహూకరిస్తామని ఆయన ప్రకటించారు. విద్యార్థులు ఈ అవకాశం వినియో గించుకోవాలని ఆయన కోరుకున్నారు. విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధిస్తే పాఠశాలకు, తల్లిదం డ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీఆర్ సీ మహిళా విభాగం ఏపీ డిప్యూటీ ఛైర్ పర్సన్ బండారు సుచరిత, పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు వేణుగోపాల్ రెడ్డి, అక్కుర్తి ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఓబులాయిపల్లి ప్రధానోపాధ్యాయులు అంబటి బాలయ్య, ముచ్చివోలు ప్రధానోపాధ్యా యులు గోపి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

- దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్

విశాలాంధ్ర- సత్యవేడు: క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సత్యవేడు మండలం దాసు కుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ చెప్పారు.శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్య శాలలో వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆధ్వ ర్యంలో క్షయ వ్యాధిపై జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ ప్రధానంగా ట్యూబర్ కూలోసిస్ బ్యాక్టీరియా వల్ల బ్యాక్టీరియా వల్ల క్షయవ్యాధి సోకుతుంది అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులైన వారు దగ్గడం,తుమ్మడం ద్వారా వెలువడే చిన్న బిందువుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి క్షయవ్యాధి సంక్రమిస్తుంది అన్నారు.ఇది ఒక అంటువ్యాధిగా ఆయన పేర్కొన్నారు. సాధారణంగా క్షయ వ్యాధి సోకిన వారికి బరువు తగ్గడం,నిరంతరం దగ్గు,రాత్రిపూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తాయని ఆయన వివరించారు.స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా మాస్కులు వాడాల న్నారు.టీఎస్టి పరీక్ష ద్వారా ఈ వ్యాధిని నిర్ధారిం చుకోవచ్చునన్నారు. ముఖ్యంగా కఫం పరీక్ష తప్పనిస రిగా చేయించుకొని క్షయ వ్యాధి ఉందో లేదో నిర్ధారణ చేసుకోవాలన్నారు.ఒకవేళ క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు మందులు వాడా లన్నారు. తదనంతరం వైద్యులు, ఆరోగ్య సిబ్బందితో కలిసి క్షయ వ్యాధి నిర్మూలనపై ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు సురేష్,విద్యాసాగర్,మానస, చంద్రన్, దక్షిణామూర్తి, హరిప్రసాద్,దాసుకుప్పం ఎంపీహెచ్ఈఓ వెంకటరమణ, పలువురు ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వంగలపూడి అనిత జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : యువనాయకురాలు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ శాసనస భ్యురాలు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పుట్టినరోజు వేడుకలను శుక్రవారం తెలుగు మహిళలు ఘనంగా జరుపుకున్నారు. యువనాయకురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ శాసనసభ్యురాలు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పుట్టినరోజు వేడుకలను తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, నియోజకవర్గ అధ్యక్షురాలు రుద్రాక్షల కౌసల్య ఆధ్వర్యంలో తెలుగుమహిళలు వెంకటగిరి నియోజకవర్గంలో పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చక్రాల ఉష మాట్లాడుతూ వంగళపూడి అనిత రాష్ట్రంలో మహిళలకు అండగా నిలుస్తూ, మహిళలకు రాష్ట్ర నలుమూలల్లో కష్టం వస్తే క్షణం ఆగకుండా వారిని ఆదుకుంటూ ఉంటారని, ఆమె నాయకత్వంలో పని చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు మాధవి, ప్రసన్న, పార్వతమ్మ, కృష్ణవేణమ్మ, పుష్ప, గౌసి, ఆదెమ్మ, దేవసేన, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

చెట్లు పెంపకంతో పర్యావరణం సాధ్యమే : ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : క్రషర్ క్వారీల వలన కలిగే నష్టాలు పై ప్రజా అభిప్రాయ సేకరణలు లో భాగంగా ప్రజలు చెట్లు పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని అభిప్రాయం తెలిపారు మండలంలోని ఆలత్తూరు, కొత్తపాళ్యం రెవిన్యూ గ్రామాల పరిధిలోని శ్రీ సత్తి వెంకట సత్యనారాయణ రెడ్డి, రోడ్ మెటల్ మరియు బిల్డింగ్ స్టోన్ వారు శుక్రవారం డి ఆర్ ఓ శ్రీనివాసులు అధ్యక్షతన క్వారీ క్రషర్ యజమాని శ్రీనివాసులు నాయుడు అధికారులతో పర్యావరణ పరిరక్షణపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది ఇందులో భాగంగా ప్రజలు వారి అభిప్రా యాలను తెలుపుతూ క్వారీ క్రషర్ ఏర్పాటు వలన అనేక అనర్ధాలు ఉన్నప్పటికీ అనర్ధాలను జయించు టకు మానవ మనుగడ కోసం కొనసాగించే విధంగా ప్రజా సంరక్షణ ధ్యేయంగా పనిచేయాల న్నారు,క్వారీ క్రషర్ పరిశ్రమల నుండి వచ్చే భారీ గా దుమ్ము ధూళి అధికంగా వెలువడుతాయి అన్నారు.క్వారీ ప్రాంతాలనుండి వచ్చే వ్యర్ధాలను వ్యవసాయ భూముల లోనికి రాకుండా చూసుకోవాలి.లవణ కాలుష్యాన్ని మురుగు నీరు పారే వ్యవస్థను మెరుగుపరచాలి పరిశ్రమలనుండి వెలువడే కాలుష్యాన్ని నివారించడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.నీటి కాలుష్యం వల్ల అనారోగ్యపరిస్థితులకు దారితీస్తుందన్నారు .ప్రోటోజోవా, వైరస్, బ్యాక్టీరియా లాంటి వ్యాధికారక సూక్ష్మజీవులతో కలుషితమైన తాగు నీటి ద్వారా కలరా, టైఫాయిడ్, డయేరియా, హెపటైటిస్-ఏ వంటి పలు రకాల వ్యాధులు వ్యాపిస్తాయి.కాలుష్య నివారణ గాలికాలుష్యాన్ని నివారించడానికి క్వా రీల నుండి భారీ వాహనాలు, వెళ్లే రోడ్డుకు ఇరువైపులా వాహనాలతో నీరు చల్లాలి క్వారీ పరిసర ప్రాంతాలకు అతి సమీపముగా ఉన్న గ్రామాలలో చెట్లు పెంపకం ద్వారా మంచి వాతావరణం ఏర్పడుతుందని అభిప్రాయం వెల్లడించారు. మనమంతా ప్రకృతి ప్రసాదించిన గాలిని రక్షించుకోవాలి. ఈ భూగోళం మనకూ, ఇతర జీవనరాశికి నివాస యోగ్యం చేయాలి. రెవెన్యూ పంచాయతీ పరిధిలో సుమారు 25 ఎకరాల క్రషర్ క్వారీల వలన కలిగే నష్టాల ప్రభావం ప్రజల పైన పడకుండా జల శబ్ద వాయు కాలుష్యం నుండి కాపాడే విధంగా పర్యావరణ చట్టాలు ఉల్లంఘించకుండా అమలు చేయాలని "ఘని యాజమాన్యం"కు ప్రభుత్వ యంత్రాంగం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు వారి వారి అభిప్రాయాలు ఎన్జీవోలు తెలిపాయి ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ అధికారి నరేంద్ర, బి ఎన్ కండ్రిగ ఇన్చార్జి తహసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహసిల్దార్ శివయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య,వీఆర్వో భాస్కర్, ఆలత్తూరు సర్పంచ్, కొత్తపాలెం సర్పంచ్ భర్త హరి ప్రసాద్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

వేము ఇంజనీరింగ్ కళాశాలలో ప్రజ్ఞ టు కే 23 కార్యక్రమం

విశాలాంధ్ర - పాకాల : పాకాల సమీపంలోని వేము ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రజ్ఞ 2కె 23 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేము కళాశాల తో పాటు ఇతర కళాశాల నుండి నైపుణ్యాన్ని ప్రదర్శించే 75 ప్రాజెక్టుల ను ప్రదర్శించి అబ్బురపరిచారు. అంతేకా కుండా 350 మంది విద్యార్థులకు టెక్నికల్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అమర్ రాజా బ్యాటరీస్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ మాట్లాడుతూ ఒక వేదికగా ఒకేసారి ఇన్ని కార్యక్రమాలు నిర్వహించడం కళాశాల అభివృద్ధికి తార్కానమని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థి భవితను తీర్చిదిద్దుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ మల్లికార్జున్, ప్రిన్సిపాల్ నవీన్ కిలారి తదితరులు పాల్గొన్నారు.